## స్థానిక ఎన్నికల గెలుపే దిశగా పనిచేయండి
### బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి


నూతనంగా ఎన్నికైన ఆయా మండల పార్టీ అధ్యక్షులతో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం బీజేపీ నాయకులు, కార్యర్తలు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారికి సూచించారు. సర్పంచులు, ఎంపీటీసీలను గెలిపించుకునే విధంగా శక్తివంచన లేకుండా పనిచే యాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొందుర్గు బీజేపీ మండల కమిటీ అధ్యక్షులుగా ఎన్ని కైన చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి, చౌదరి గూడెం మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, కుమ్మరి మహేష్‌లను విష్ణువర్ధన్ రెడ్డి అభినందించి శాలువాలతో సత్కరించారు. బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, బాల్‌రెడ్డి, చేగు సుధాకర్ పాల్గొన్నారు.




## కందుకూరు రోడ్ల అభివృద్ధికి రూ 4.32 కోట్లు : బొక్క జంగారెడ్డి

**కందుకూరు, జనవరి 30 ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో పిడబ్లుడి రోడ్ల అభివృద్ధికి రూ 4.32 కోట్ల నిదులు మంజూరి అయినాయని మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కందుకూరు, మహేశ్వరం మండలాల పరిదిలో వివిద గ్రామాలను కలిపే 15.15 కిలొమీటర్ల రోడ్ల అభివృద్దికి రూ 593.08 లక్షల రూపాయలు మంజూరైనటున్ల మంజూరి పత్రాన్ని విడుదల చేశారు. ఈ విషయమై జంగారెడ్డి స్పందిస్తు కాంగ్రేస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కడ్ల వలే సమానంగా తీసుకుని ముందుకు సాగుతుం దన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గత పాలకుల నిర్వాకంపలంగా నెలకొన్న లోటు బర్జెట్ ను అధికమిస్తు ప్రజలకు న్యాయం జరిగేలా పరిపాలన సాగిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతిపధాన దూసుకు వెలుతుందని ఇక్కడ జరుగుతున్న ప్రజలు అనందంగా ఉన్నారని ఇది చూసి జీర్నించుకోలేని విపక్షాలు అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందని విమర్శించారు. నాయకులు భ్రాకర్ రెడ్డి, అప్జల్‌బేగ్, అదుగుల సత్యనారాయణ, యాదయ్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

## మహనీయుల త్యాగం మరువలేము
### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త:** మహనీయుల త్యాగమే మనం పొందుతున్న స్వతంత్ర ఫలాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పలు శాఖల సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా స్వాతంత్ర సాధనకు వారి ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించకోవాలన్నారు. 200 సంవత్సరాలు ఆంగ్లేయులు మన దేశాన్ని పాలించిన క్రమంలో సాయుధ పోరాటంతో పాటు శాంతి యుత పోరాటాన్ని జరిపి స్వాతంత్ర్యాన్ని సాధించారని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు, మొదటి తుపాకి పట్టిన మంగల్ పాండే, కొమరం భీమ్, దొడ్డి కొమరయ్య లాంటి వారు ప్రాణాలు సహితం అర్పించారని అదనపు కలెక్టర్ తెలిపారు. నల్లజాతుల ప్రజల హక్కుల కోసం శాంతి యుత పోరాటం చేసిన నెల్సన్ మండేలాను గుర్తు చేసుకోవాల్సిన అవస రం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అభివృద్ధిఅధికారి మల్లేశం, ఎట ఫర్వీన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి
### -సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శీతల్



మాట్లాడుతున్న శీతల్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త:** మహిళలు లైంగిక వేదింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ డి.బి.శీతల్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లైంగిక వేదింపులు, మహిళల హక్కులపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు చట్టాలపై లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా కార్యదర్శి శీతల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో మహిళలకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లయితే అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీకి తమ సమస్యలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, సాంఘిక మాధ్యమాల్లో అసభ్య మెసేజ్లు పోస్ట్ చేయడం, వీడియోలు పంపడం, వీడియో కాల్ చేయడం, స్క్రీన్ షాట్ లు పోస్ట్ చేయడం వంటివి కూడా లైంగిక వేధింపుల చట్టం పరిధిలోకి వస్తాయని ఆమె తెలిపారు. ఫిర్యాదులు చేసే క్రమంలో ఆధారాలతో కూడిన విధంగా ఉండాలని, అసత్య ఫిర్యాదులు చేయకూడదని ఆమె సూచించారు. ఫిర్యాదు ఆధారంగా సాక్షాలు నిర్ధారణలో నిరూపణ జరిగినట్లయితే దోషిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళలకు సంబంధించిన లైంగిక వేధింపుల చట్టాన్ని తప్పు దోవ పట్టకుండా సమస్యలను పరిష్కరించుకునే విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, కలెక్టర్ కార్యాలయ ఏవో ఫరిహీన్, లీగల్ ఎయిడ్ బార్ కౌన్సిల్ సభ్యులు టి.వెంకటేష్, రాము, శ్రీనివాస్, ప్యానెల్ అడ్వకేట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ గవర్నర్‌కు కొడంగల్‌లో ఘనస్వాగతం


కేరళ గవర్నర్‌కు పూలబొకేను అందిస్తున్న జిల్లా కలెక్టర్

**కొడంగల్,జనవరి 30ప్రభాతవార్త** కేరళ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లెకర్‌కు కొడంగల్‌లో ఘన స్వాగతం లభించింది.గురువారం హైద్రాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్నాటక రాష్ట్రంలోని సేడంకు వెళ్తున్న కేరళ గవర్నర్ కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయానికి చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలబొకేను అందించి ఘన స్వాగతం పలికారు.కడా కార్యాలయంలో అల్పాహారం స్వీకరించిన గవర్నర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలతో కొద్దిసేపు ముచ్చటించారు.కాగా కేరళ గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీరించారు.అనంతరం కేరళ గవర్నర్ కర్నాటక రాష్ట్రంలోని సేడంకు బయలుదేరి వెళ్ళారు.

## పూడూరు డిప్యూటీ తహసీల్దార్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్

**వికారాబాద్,జనవరి 30, ప్రభాతవార్త:** భూముల రిజిస్ట్రేషన్ లో అక్రమాలకు పాల్పడినందుకు గాను పూడూరు నాయబ్ తహసీల్దార్ ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అయన సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేస్తూ పూడూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో న్యాయబ్ తహసీల్దార్ గా పని చేస్తున్న సిహెచ్.కిషోర్ పూడూరు మండలం చ ఎగోముల్ గ్రామం సర్వేనెంబర్ 496/పి భూమికి సంబంధించి ధరణిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ కారణంపై తక్షణమే ఆయనను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సస్పెన్షన్ కాలంలో నాయబ్ తహసీల్దార్ కిషోర్ ముందస్తు అనుమతి లేకుండా స్థానం వదిలి వెళ్ళకూడదని ఆయన ఆదేశించారు.

# పదవి ముగిసింది.. ప్రగతి మిగిలింది

### తాండూరు మున్సిపాలిటీ తీరు
### గత ఐదేళ్లుగా వర్గపోరుకే ప్రాధాన్యం
### అభివృద్ధి మాత్రం శూన్యం
### ప్రత్యేక పాలనతోనైనా అభివృద్ధి సాగేనా?


పదవి ముగిసిన పాలకవర్గంను సన్మానించిన మున్సిపల్ అధికారులు

**తాండూరు, జనవరి 30, ప్రభాతవార్త :** తమ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారంటూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించుకున్న ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టలేకపోయారు. గత ఐదేళ్ల పాలనలో రాజకీయ లబ్ది కోసం వర్గపోరుకు ప్రాధాన్యం ఇస్తూ అబివృద్ధిని మాత్రం శూన్యంగా మిగిల్చారు. వికారాబాద్ జిల్లా తాండూరులో మున్సిపల్ పాలకవర్గం ఇదేళ్ల పదవి ముగిసిపోయినా.. పట్టణంలో ప్రగతి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. ఐదేళ్లలో ఎంతోమంది కమిషనర్లు కూడా మారిపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మద్య ఏర్పడిన వర్గ పోరుతో తాండూరు మున్సిపాలిటీ చరిత్రకెక్కిపోయింది. ప్రజాప్రతినిధుల వర్గపోరు పట్టణ ప్రజలకు శాపంగా మారింది. గత ఐదేళ్ల కాలంలో పట్టణంలో ఏ వార్డులో కూడా అబివృద్ధి పెద్దగా కనిపించలేదు. అధికారులు, ప్రజాప్రతినిధుల మద్య సమన్వయం కుదరక.. సకాలంలో కౌన్సిల్ సమావేశాలు కూడా ఏర్పటు చేయకపోవడంతో ప్రజా సమస్యలు మరుగున పడ్డాయి. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు కూడా ప్రజల వద్దకు చేరకపోవడంతో నిరుత్సాహంగానే ఉన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగేళ్ల పాటు మున్సిపల్ పాలకవర్గం కొనసాగింది. ప్రస్తుతం ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పరిపాలన సాగింది. గత నాలుగేళ్లుగా అధికార బిఆర్ఎస్ పార్టీ పాలకవర్గం ఉన్నా.. రాజకీయ వర్గపోరుతో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గలాటాలు, ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలతోనే సరిపెట్టుకున్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో ఏ వార్డులో చూసినా ప్రజా సమస్యలు, అభివృద్ధి, పారిశుధ్య నిర్వాహణ గాలికి వదిలేశారు. కాంగ్రెస్ హయాంలోనైనా పట్టణ అభివృద్ధికి నోచుకుంటుందేమో అంటూ ప్రజలు ఏడాదిగా ఎదురు చూసినా ప్రస్తుతం అధికూడా సాధ్యపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తురువాత నిధులు మంజూరు చేసినా పాలకవర్గం సభ్యులు మాత్రం వార్డులను పట్టించుకోకుండా వారికి అనుకూలమైన చోట్లనే అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నారంటూ.. అబండాలు మూటగట్టుకున్నారు. పాలక వర్గం సభ్యులు చివరి సమయంలో స్థానిక ఎమ్మెల్యే అండదండలతో నిధులను భారీగా దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. వార్డులలో అవసరం ఉన్న చోటు అభివృద్ధి పనులు చేపట్టకుండా.. అవసరం లేని చోట.. ప్రజాప్రతినిధులకు అనుకూలమైన చోట అభివృద్ధి పనులు చేపట్టారంటూ పలువురు పెదవి విరుస్తున్నారు. గత ఐదు రోజుల క్రితం నిర్వహించిన చివరి కౌన్సిల్ సమావేశంలో కూడా రగడ కొనసాగింది. అధికార పార్టీ అండదండలతో చైర్‌పర్సన్ కౌన్సిల్ సమావేశంలో తమ గొంతు నొక్కేశారంటూ ప్రతిపక్ష కౌన్సిలర్లు కౌన్సిల్ హాల్ ముందు బైటాయించి గగ్గోలు పెట్టిన విషయం అందరికి తెలిసిందే. పట్టణంలో పలు వార్డులలో మురుగు కాల్వలు సక్రమంగా లేకపోవడంతో పాటు రోడ్లు అస్తవ్యస్తంగా మారిన పరిస్తితులు ప్రజలకు కనిపిస్తున్నాయి. పారిశుధ్య నిర్వాహణ పూర్తిగా గాలికి వదిలేసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వీది దీపాల నిర్వాహనలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. అవసరం ఉన్నచోట వీది దీపాలు వెలగడం లేదని.. అవసరం లేని చోట పట్టపగలు కూడా వీది దీపాలు వెలుగున్నాయంటూ విమర్శలు వస్తున్నాయి. అయితే, పట్టణ అభివృద్ధిపై పాలక వర్గం సభ్యులు మాత్రం తమ పదవి చేపట్టిన రెండు సంవత్సరాలు కోవిడ్ కారణంతో ముగిసిపోయాయని.. మరో రెండు సంవత్సరాలు రాజకీయ వర్గపోరుతో గడిచిపోయిందని.. మిగిలిన ఏడాది కాలంలో అనుకున్నంతా అభివృద్ధి జరగలేదంటూ.. చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో పాలకవర్గం పదవి ముగిసిపోయి.. ప్రత్యేకాధికారుల పాలన ప్రారంబమైంది. ప్రత్యేక అధికారుల పాలనలోనైనా అభివృద్ధి జరుగుతుందా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## నేడు మొగిలిగిద్దకు ముఖ్యమంత్రి రాక
### సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యవేక్షణ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గురువారం పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పర్యటించనున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమం విజయవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు. గ్రామానికి చెందిన పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ ఆహ్వానం మేరకు 150వ వార్షికోత్సవ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వస్తుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. గ్రామంలో పలు అభివృద్ధి పనులతో పాటు పాఠశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇస్తున్నారని తెలుస్తోంది. అదేవిధంగా మొగిలిగిద్ద మండల ఏర్పాటుపై కూడా ఉత్కంఠ నెలకొంది.

## విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్,జనవరి 30 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కొడంగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గృహ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వంట గది, వాష్ రూం గదులను పరిశీలించారు. పాఠశాల స్టోర్ రూంలోని బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీల సంఖ్యకు అనుగుణంగా సదుపాయాలు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా చేసిన బియ్యంలో నాణ్యత లోపిస్తే వెంటనే తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళి బియ్యాన్ని మార్చుకోవాలని సూచించారు. విద్యార్థుల అవసరాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ విజయ్‌కు మార్, పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి ఉన్నారు.


విద్యార్థులకు వండిన అన్నాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## ఎమ్మెల్సీ భూకబ్జాలపై విచారణ చేసి న్యాయం చేయాలి
### అంబేద్కర్ విగ్రహం ముందుకు ఎమ్మెల్సీ బాధితుల నిరసన


షాద్‌నగర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బాధిత రైతులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్యాయాలు, అక్రమాలపై విచారణ జరిపి ప్రభుత్వం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహం ముందు రైతులు గురువారం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. తమ భూముల్ని అక్రమంగా లాక్కొని తమపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశాడని పలువురు బాధితులు ఆందోళన చేపట్టారు. తంగెలిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ అనే మహిళ మీడియాతో ముందు కంటతడి పెడుతూ తమ పంట పొలాలలో పోలీసులతో దౌర్జన్యంగా సెల్‌ఫోన్ సిగ్నల్స్ పనిచేయకుండా చేసి 144 సెక్షన్ విధించి పోలీస్ బాటాలియన్‌తో డీసీఎం వాహనాలతో గతంలో తమను తరలించి భూములను అక్రమంగా ఖాళీ చేయించారని, తమపై కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేసింది. తమ గ్రామం చుట్టుపక్కల తమ భూములను లాక్కొని ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు దగ్గర ఫొటోలకు ఫోజులు ఇవ్వడం ఏమిటని, గతంలో హరీష్‌రావు, కేటీఆర్ దగ్గరికి వెళ్లినా తమకు న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ డాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలతో తమ భూములను లాక్కున్నాడని, ఇప్పటి వరకు పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగలేదనే ఆవేదనతో నిరసన చేపట్టినట్లు తెలిపారు. రైతన్నలు ఇప్పటి వరకు ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయినా ఇంకా తమకు న్యాయం జరగడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి భూకబ్జాలపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అమాయక రైతుల భూములను కబ్జాలు చేసి దేవాలయాల పేరిట కోట్ల రూపాయల నిధులు చందాల పేరుతో ఇవ్వడం గొప్ప కాదని రైతులకు చేసిన పాపం ఊరికే పోదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చీకుర్తి సుదర్శన్, రాజలింగం గౌడ్, తంగెడిపల్లి నర్సింలు, తిమ్మాపురం మాణిక్యం, శేఖర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, తిమ్మాపురం లింగం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు..
### బిఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్ యాదవ్



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** మహాత్మా కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని గంజ్ మహాత్మాగాంధీ విగ్రహానికి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, మాజీ రైతు సమితి అధ్యక్షుడు తాండ్ర వెంకట్ రెడ్డి, రాయికల్ వెంకట్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్లు వెంకట్‌రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహ్మద్ ఎజాస్ (అద్దు), మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నందకిశోర్, మాజీ ఎంపీటీసీ బీష్వ రామకృష్ణ, యువనేత నందారం అశోక్ గౌడ్, చీపిరి రవి యాదవ్, జూపల్లి శంకర్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 420 రోజులు అయిన సందర్భంగా అధిష్టానం రూపొందించిన 420 హామీలు అంటూ ఒక బుక్‌లెట్‌ను ప్రదర్శించారు.లక్ష్మణ్ నాయక్, సుధీర్, రఘునాథ్ యాదవ్, ఒగ్గు కిశోర్, నంద కిశోర్, మన్నె నారాయణ, లంకాల రాఘవేందర్ రెడ్డి, సలీం, గుండు అశోక్, సునీల్ రెడ్డి, శరత్ కృష్ణ, కిరణ్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నవీన్, సంజయ్, ఎస్పీ శివ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ళ, జనవరి 30, ప్రభాతవార్త** చేవెళ్ల మండల కేంద్రంలో నిర్మించిన బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన వసతులను ఏర్పాటు చేయాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు.గురువారం చేవెళ్ల బస్ స్టేషన్‌లో జరుగుతున్న పనులను చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల బస్ స్టేషన్ పనులు దాదాపుగా మొత్తం పూర్తయ్యయని, త్వరలో బస్ స్టేషన్‌ను ప్రారంబిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రయాణికులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చేవెళ్ల బస్ స్టేషన్‌కు హెచ్ఎండిఏ 6 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం ఎన్ని నిధులైన మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు పాండు,లక్ష్మారెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి,నాయకులు శ్రీనివాస్‌గౌడ్,జనార్దన్, గిరిదర్‌రెడ్డి, టెకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, మద్దేల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### విద్యార్థులకు మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ హితబోధ



పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ)

**మేడ్చల్, జనవరి 30. ప్రభాతవార్త :** పదో తరగతి చదివే వయసులో చెడు అలవాట్లకు లోనైతే జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని, ఇప్పుడే కొంచెం కష్టపడితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ అన్నారు. మేడ్చల్ మండల రికగ్నైజ్డ్ ప్రైవేల్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఓం శివసాయి ఫంక్షన్‌హాలులో పదో తరగతి విద్యార్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయము లేకుండా కష్టపడి చదవాలని, చదివేటప్పుడు అందరూ కండ్లను, మెదడును మనసుకి అనుసంధానం చేస్తే చదివింది సులువుగా అనిపిస్తుందన్నారు. పరీక్షలంటే భయపడకుండా కఠిన ప్రశ్నాపత్రం వచ్చినా మనోధైర్యంతో సంతోషంగా రాసే శక్తి రావడానికి ఏకాగ్రతతో చదవాలని సూచించారు. పరీక్ష రాసిన రోజు ప్రశ్నలకు ఎలా సమాదానాలు రాశామని ఇంటికి వచ్చాక పోస్టుమార్టం చేయకూడదని దాని వల్ల అనవసరంగా సమయం వృదా అవుతుందన్నారు. తాను పదో తరగతి చదివే రోజుల్లో స్టేట్ ర్యాంక్ 10 మార్కులతో మిస్ అయ్యానని చెబుతూ విద్యార్థులకు అనేక టిప్స్ అందించారు. ఆ సమయంలో కౌన్సిలింగ్ చేయడానికి ఎవరూ లేరని, ప్రస్తుతం మీరు సులువుగా పరీక్షలు రాసే మార్గాలను కూలంకుశంగా వివరించేందుకు మేమున్నామన్నారు. పరీక్షలను భయంతో కాకుండా స్నేహపూర్వకంగా భావిస్తూ మీ ఇంట్లో మీరు ఎలా రాస్తారో అంత సంతోషంగా రాయాలన్నారు.ప్రతి విద్యార్థికి తప్పని సరిగా మూడు లక్ష్యాలు ఉండాలని అందులో మొదటిది తల్లిదండ్రులు గర్వపడుతూ మనకోసం అందరికీ చెప్పగలగాలని, రెండోది మనం చదువుకున్న పాఠశాలకు మనమే ముఖ్య అతిథిగా వెళ్లాలని, మూడోది మన సంతకం ఓ ఆటోగ్రాఫ్‌గా మారాలని తెలిపారు. ఆకర్షణగా కనిపించే సెల్‌ఫోన్‌లు మన ఆరోగ్యాన్ని, ఏకాగ్రతను దెబ్బతీస్తాయని, పరీక్షలు పూర్తయ్యేవరకు ఫోన్ ముట్టుకోనని ప్రతిజ్ఞ చేయించారు. వినాయకుడు ముందు కూర్చొని గుంజీలు ఎలా తీస్తామో అలా ప్రతిరోజు 21 గుంజీలు తీయాలని, అదే విదంగా 100 నుండి 1 వరకు రివర్స్‌లో చదివితే కుడి మెదడు ఆక్టివేట్ అవుతుందని చెప్పారు. ఈ క్షణం నుంచి ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిరోధం కోసం ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పనులు చేయాలని సూచిస్తూ ప్రతిజ్ఞ చేపించారు. సంతోషంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఎగ్జామినేషన్ భయాన్ని దూరం చేయాలని, మనం ఇన్ని రోజులు చదువుకున్న దాంట్లో నుంచే ప్రశ్నలు ఇస్తారని విద్యార్థులకు ధైర్యాన్ని నూరిపోశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామాచారి, మేడ్చల్ మండల రికగ్నైజ్డ్ ప్రైవేల్ పాఠశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరిబాబు, జనరల్ సెక్రెటరీ రాధాకృష్ణ, ట్రెజరర్ రమేష్, జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వామిదాస్, సభ్యులు మంజుల ప్రకాష్ విద్యా సంస్థల కరస్పాండెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట జనవరి 30 ప్రభాత వార్త** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆనందం ఉంటుందని అన్నారు సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్. మండల కేంద్రంలో బుధవారం చనిపోయిన గుంటి ఆంజనేయులు కుటుంబానికి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో ఈ నెల 27న మృతి చెందిన పులిమామిడి కృష్ణయ్య కుటుంబానికి రూ. 5 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. గుంటి ఆంజనేయులు కుటుంబ సభ్యులకు కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి 5000 రూపాయలు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు పవన్ కుమార్ రెడ్డి 3000 రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ డిప్యూటీ సర్పంచ్ గంజాయి దశరత్, పోలేపోగు మురళీమోహన్, మంచే వెంకటయ్య, ఆంజనేయులు, తిమ్మగళ్ల సునీల్, తిమ్మగళ్ల యాదయ్య, ఈరమోని మల్లేష్, కడియాల యాదయ్య, పులిమామిడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జట్టూరి నాగిరెడ్డి**



**కేశంపేట జనవరి 30 ప్రభాతవార్త** సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్నారు నగర సంకీర్తన గురువు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జట్టూరి నాగిరెడ్డి. ఈ సందర్భంగా ఆయ నమీడియాతో నాగిరెడ్డి మాట్లాడుతూ మన హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా నేటి సమాజంలో ప్రతి ఒక్కరు దైవం చింతన కలిగి ఉండాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి మన వంతుగా భక్తి మార్గాన్ని అలవర్చుకునే విధంగా సేవ చేయాలని సేవా దృక్పథంలో భాగంగా 45 రోజులపాటు వేకువ జామున 4 గంటలకు నిద్ర లేచి చన్నీటి స్నానాలు ఆచరించి భజన సంకీర్తనలతో ఆరు గంటల వరకు గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ మన హిందూ ధర్మాన్ని కాపాడేందుకు గ్రామంలోని ప్రజలు అందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని మా వంతుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించామని నేటి తో 45 రోజులు పూర్తి చేశామని అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని, స్వర్ణ గిరి ఆలయాలను దర్శించుకున్నామని అన్నారు టేకుల ఆంజనేయులు ముదిరాజ్, ఇద్దరే మల్లేష్, కోరుడు నరసింహులు, బండ రాములు, ఎగిరే శ్రీశైలం, మోటే శ్రీనివాసులు, గజ్జె యాదయ్య ,పాల్గొన్నారు

### మహాలింగేశ్వర స్వామి ఆలయానికి సౌండ్ సిస్టం బహూకరణ

**కేశంపేట జనవరి 30 ప్రభాత వార్త** మనము సంపాదించిన దాంట్లో నుండి ఇతరులకు సేవ చేయడంలో ఆనందం ఉంటుంది అని అన్నారు ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు వీరమల్ల రాములు గుప్తా. గురువారం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి రాముల గుప్తా తండ్రిగారైన వీరమల్ల సింహయ్య గుప్త పేరిట ఆలయా అర్చకుడు కుమారస్వామికి సౌండ్ సిస్టన్ని బహుకరించారు. వీరమల్ల సింహయ్య మనవాళ్ళు వీరమల్ల బాలస్వామి గుప్తా, వీరమల్ల శివకుమార్ గుప్తా, వీరమల్ల అనిల్ గుప్తా తోపాటు గ్రామస్తులు సూరం శేఖర్, బుర్రి మల్లేష్ గౌడ్, కుమ్మరి కరుణాకర్, వీరమల్ల రమేష్, ఇటమోని చెన్నయ్య, ఎండి రుక్మత్, తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్షల డప్పులు విజయవంతం చేద్దాం

**ఎంఆర్‌పిఎస్ కేశంపేట్ మండల అధ్యక్షులు చిర శ్రీను మాదిగ**



**కేశంపేట జనవరి 30 ప్రభాతవార్త** మాదిగ గుండెచప్పుడే ఫిబ్రవరి 7న హైదరాబాద్లో వేల గొంతుల లక్ష డప్పుల సాంస్కృతిక మహా ప్రదర్శన ఎస్సీ వర్గీకరణ కోసం ప్రతి వ్యక్తి డప్పుతో వచ్చి రాజధాని గడ్డమీద రణభేరి మోగించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను మాదిగ పిలుపునిచ్చారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు భవిష్యత్తు ఉండదు ఇప్పటికే చాలా నష్టపోయాం ఇంకా ఆలస్యం చేసుడు మాని సుప్రీంకోర్టు తీర్పును అనుగుణంగా అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 7లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవ సభ చేసుకుంటాం లేకపోతే ఈ ప్రభుత్వ చావు డప్పు మోగిస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. సీనియర్ నాయకులు గంజాయి దశరథం,గ్యార సురేష్, పంది లింగం స్వేరో, సునీల్, దోమరి కుమార్, యాదయ్య, ఎంయాదయ్య, కేశవులు, లక్ష్మయ్య, మహేందర్, తిమ్మగళ్ళ భూపాల్, రాజు గోపాల్, మహేష్, హిమగల భూపాల్,అశోక్,వేణు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మండల అధ్యక్షులుగా చిట్టెం రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్‌గా ఈసారి

**కొందరు జనవరి 30 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులుగా చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబరుగా ఈసారి. సత్యనారాయణలు నియామకం అయినట్లుబిజెపి మాజీ మండల అధ్యక్షులు కుమ్మరబండ శ్రీశైలం తెలిపారు. బుధవారం నాడు రాష్ట్ర నాయకత్వం నుండి ఉత్తర్వులు జారీ అయినట్లు ఆయన తెలిపారు. లక్ష్మి కాంత్ రెడ్డి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారు. అలాగే ఈసారి సత్యనారాయణ గ్రామీణ స్థాయిలో ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. వారి చేసిన గుర్తింపు పనులే పార్టీ అధిష్టానం గుర్తించి పదవులను అప్పగించిందని అన్నారు. స్థానిక సంస్థల గెలిపిదేయంగా కృషి చెయ్యాలియని ఆయన కోరారు. వారిద్దరికీ పదవుల్లో నియమించినందుకు పార్టీ మండల సీనియర్ నాయకులు కందుకూముల లక్ష్మయ్య గౌడ్, గుండేటి శివారెడ్డి, పటేల్ ప్రభు లింగం, సున్నాల అంజయ్య, బోయ శంకర్, బలవంత రెడ్డి, బోయ అశోక్, బోయ వీరయ్య, పెరుమల యాదయ్య తదితరులు హర్షం ప్రకటించారు.

### కబడ్డీ పోటీల కరపత్రం విడుదల

**కొందుర్గు జనవరి 30 ఛత్రపతి** శివాజీ జయంతి ని పురస్కరించుకొని మండల కేంద్రములో శివాజీ యువజన సంఘము ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుండి నిర్వహించే 11వ ఓపెన్ టూ అల్ మరి యు రూరల్ కబడ్డీ టోర్నమెంట్ కు సంబంధించిన కరపత్రములను మాజీ వాయిస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ ఎంపీటీసీ కావలి యాదయ్య లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా కౌన్సిలు మెంబెర్ ఈసారి సత్యనారాయణ, యువజన సంగం అధ్యక్షులు మూడుసు యాదగిరి, తోపాటు వివిధ పార్టీల నాయకులు రాములు గౌడ్, దశరథం, శ్రీను, యాదయ్య, వాసురి, శివస్వాముల బృందం, యువజన సంఘము సభ్యులు తదితరులు పాలుగోన్నారు.

### సూపర్‌స్టార్స్, ఢిల్లీ దిల్‌వాలేపై విజయం

ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్ 41 తేడాతో ఢిల్లీ దిల్‌వాలేపై తిరుగులేని విజయం సాధించింది. ఎడ్వర్డ్ ఇరిజారీ పురుషుల సింగిల్స్‌లో మెరుపు ఆరంభాన్ని అందించారు. మార్క్స్ ఫ్రీమాన్‌పై 249తో విజయం సాధించి వెనక్కి తిరిగి చూసుకోలేదు. మహిళల డబుల్స్‌లో సూపర్ స్టార్లు ఎదురుదెబ్బ కొట్టారు. ఇక్కడ కరోలినా ఓవ్‌జారెక్‌తో కలిసి లుడోవికా స్కియాకీ అరంగేట్రం చేసింది. హైదరాబాద్‌కు తక్కువ స్కోరింగ్ అయినా 147 విజయాన్ని సాధించింది.

## మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన కార్తీక్ రెడ్డి

**శంషాబాద్, జనవరి 30, ప్రభాతవార్త,** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా శంషాబాద్‌లోని ఆయన విగ్రహానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు తో కలిసి గురువారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. శాంతియుత ఆందోళనతో దేశా నికి స్వాతంత్రం సిద్ధింపజేసిన గొప్ప మహనీయువుగాని అన్నారు. ఈ కార్య క్రమంలో డిసిసిబి డైరెక్టర్ బూర్గుంట సతీష్ . టిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్. లీగల్సేల్ నాయకుడు కోనమోల శ్రీనివా స్. కూచిరెడ్డి శంకర్ రెడ్డి. దీపా మల్లేష్. చలివేంద్ర రెడ్డి. వీరాచారి. దేవరం పల్లి బుచ్చిరెడ్డి. చిన్న గండు రాజేందర్. రమేష్. గూడెపు అశోక్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని గాంధీ విగ్రహానికి మెమోరాండం



**శంషాబాద్, జనవరి 30, ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో గురువారం శంషాబాద్ లో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ముందు 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలిచిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలల్లో ప్రజలు విసిగిపోయి మళ్లీ కేసిఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజల్లోకి వెళితే వారిని నిలదీస్తుండడంతో తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిచ్చా శుద్ధితో పనిచేసే స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని వారికి తాను అండగా ఉంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బి సతీష్. టిఆర్ఎస్. రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ , దీపా మల్లేష్. మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ బాషా. లీగల్ సెల్ అధ్యక్షుడు కొనమల శ్రీనివాస్,పార్టీ నాయకులు , దేవరంపల్లి ,బుచ్చిరెడ్డి, శంకర్ రెడ్డి, కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి., నాయకులు చిన్నగండు రాజేందర్, రమేష్,చరణ్, వెంకట్ రెడ్డి, హన్మంతు, గుడెపు అశోక్, బిక్య నాయక్ , వీర చారి, కృష్ణ, శుదకర్ గౌడ్ ,నగేష్,గిరి,జంగయ్య రమేష్ , రాజు నాయక్ ఆంజనేయులు మురళీ,సాయి లక్ష్మణ్ నాయక్ , గోపాల్ మహేష్ , రాఘవేందర్ , శివశంకర్ ,ఎం స్ రెడ్డి, భిక్షపతి యాదవ్ , జనార్ధన్ , కె అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలి



**తలకొండపల్ల, జనవరి 30, ప్రభాతవార్త,** తలకొండపల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 2 నుండి నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్స వాల కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఐక్యత పౌండేషన్ చైర్మన్ రెడ్డి తో పాటు పలువురుని కలిసి బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ, బోల్ల యాదగిరి, పురుషోత్తం,ఆలయ కమిటీ సభ్యులు మకానికేశవులు, బర్కం పాపయ్య, బ్యాగారి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

**శామీర్‌పేట, జనవరి 30, ప్రభాతవార్త** అలియాబాద్‌లో ఓ మహిళ ఇంట్లో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో భీమిరెడ్డి పావని (25) అనే మహిళ ఇంటిలోనే చీరతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. ఆమె ఇంట్లోనే గృహిణిగ ఉంటున్నట్లు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం పెద్దల సమక్షంలో జరిగినట్లు తెలిపారు. భర్త, ఒక కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిపారు. అయితే ఆర్థిక ఇబ్బందులా, ఇతర కారణాలతోనైనా ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు



**శంషాబాద్, జనవరి 30, ప్రభాతవార్త .** శంషాబాద్ లోని ప్రముఖ దేవాలయం శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో హుండీని గురు వారం లెక్కించారు. 1,42,800 హుండీ ఆదాయం లభించింది. దేవాదాయ శాఖ సూపరిడెంట్ రవి కుమార్. ఆలయ కార్యని ర్వాహక అధికారి వెంకన్న. సమక్షంలో హుం డీని లెక్కించారు. భక్తుల కోరికలు తీర్చే అమ్మవారి ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ మహిపాల్ యాదవ్. అసిస్టెంట్ వరదరాజు. మల్లికా ర్జున్ పం తులు పగుడాల శ్రీశైలం పంతులు సి సర్దార్ మాజీ చైర్మన్ గుగ్గిళ్ల రాంనాథ్ ముదిరాజ్. మాజీ ఎంపీటీసీ. యాదయ్య గౌడ్. మాజీ సర్పంచ్ దేవిక జగన్ గౌడ్. మల్లేష్. గౌడ్. నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించు

**-డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ళ క్రిష్ణారెడ్డి**



**చేవెళ్ళ, జనవరి 30, ప్రభాతవార్త** మహాత్మా..ఓ మహాత్మా అసమర్ధ కాంగ్రేస్ ప్రభుత్వంకు కళ్లు తెరిపించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ళ క్రిష్ణారెడ్డి కోరారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండలం తలారం గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. కాంగ్రేస్ ప్రభుత్వంకు మంచి బుద్దిని ప్రసాదించాలని గాంధీ విగ్రహనికి వినతిపత్రం సమర్పించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, సినియర్ నాయకులు మాదవరెడ్డి, శేఖర్, పండరి పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

**ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలుకా అధ్యక్షుడు వెంకట్‌రామిరెడ్డి**



**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** అహింస, సత్యాగ్రహాలే ఆయుధా లుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహాత్మా గాంధీ వర్థంతి సందర్భంగా ఫరూఖ్ నగర్ గాంధీచౌక్‌లో గల గాంధీ విగ్రహానికి తెలంగా ణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం తాలుకా అధ్యక్షుడు వెంకట్‌రా మిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులందరు 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలు, అవసరాల నిమత్తం అందరం ఏకతాటిపైకి వచ్చి ఉద్యమకారుల గుర్తింపు కోసం సమిష్టిగా పోరాడాలని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు ఎ.శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్ గౌడ్, సునీల్ రెడ్డి, గుడిపల్లి బీరప్ప, చంద్రశేఖర్ గౌడ్, కుడుముల మల్లేష్, నరేష్, జాంగారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## డికె అరుణ కూడా పాలమూరు బిడ్డనే కదా..!

**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇప్పించవచ్చు కదా..? : మాజీ జడ్పీటీసీ పి.వెంకట్‌రామిరెడ్డి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్న షాద్‌నగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు వాస్తవాలు గుర్తించాలని, పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. బీజేపీ పార్టీ నుండి ఈ పార్లమెంటు నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న డీకే అరుణ కూడా పాలమూరు బిడ్డనే కదా.. మరి ఆమెకు బాధ్యత లేదా అని వెంకట్‌రామిరెడ్డి ప్రశ్నించారు. మూడు పర్యాయాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల అంశంలో ఒరగబెట్టిందేమీలేదని ఆయన విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో బీజేపీకి ఒక న్యాయం, కాంగ్రెస్ పార్టీకి ఒక న్యాయమా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ ప్రాంతంలో ప్రాజెక్టులని నిర్మించామని, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంపై మొసలి కన్నీరు కారుస్తున్న బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, తదితరులు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వంపై ఎంపీ డీకే అరుణ ద్వారా ఒత్తిడి పెంచాలని సూచించారు. లక్ష్మీదేవిపల్లిని బీజేపీ ఒక రాజకీయ అంశంగా పరిగణిస్తుందే తప్ప తమ చేతిలో ఉన్న హోదా, అధికారాన్ని పక్కకు పెట్టి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇక పద్మ అవార్డుల విషయంలో స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు పద్మ అవార్డులు ఎలా వస్తున్నాయో తెలుసన్నారు. అనవసరంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, కళామతల్లి ముద్దుబిడ్డ గద్దపై బండి సంజయ్ చేసిన విమర్శలు తగవని హితవుపలికారు.

### జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

**తలకొండపల్లి, జనవరి 30 ప్రభాతవార్త** మహనీయుడు చేసిన సేవలను స్మరించుకుంటూ తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి గారు, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్ గారు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు బోల్ల యాదగిరి, నూకం శేఖర్, రాజేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీను, మల్లేష్, రామస్వామి, గణేష్, ఆదర్శ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న మచ్చ అనిల్ కుమార్

## ఎంఆర్‌ఆర్ యువసేన మండల అధ్యక్షునిగా అనిల్ కుమార్

**యాచారం జనవరి 30 ప్రభాతవార్త** మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన యాచారం మండలం అధ్యక్షునిగా మచ్చ అనిల్ కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం తెలిపారు. యాచారం మండలం గున్ గల్ గ్రామానికి చెందిన మచ్చ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో యూత్ ఆధ్వర్యంలో చురుకైన పాత్ర పోషించారు. అనిల్ కు మరింత బాధ్యత పెంచుతూ యాచారం మండల ఎం ఆర్ ఆర్ యువసేన అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధితో పని చేసుకుంటూ పోతుంటే పదవులు అనేటివి అవే వస్తాయని తగిన గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో విశ్వాసంతో ఈ బాధ్యతలపై చెప్పినందుకు ఎమ్మెల్యేకు , పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీలో సమన్వయంతో సమిష్టిగా పని చేస్తానని సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, దెంది రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిరామోని రవీందర్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం వచ్చిన వారిని కుటుంబ సభ్యులా చూడాలి

**కేశంపేట జనవరి 30 ప్రభాత వార్త** వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే వారిని సొంత కుటుంబ సభ్యులలా చూడాలని అన్నారు డాక్టర్ నికిత. గురువారం కేశంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని కుష్టి వ్యాధిగ్రస్తులకు చేసిన కృషి గుర్తు చేసుకుంటూ గ్రామసభను నిర్వహించి, అందరి చేత ప్రమాణము చేయించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం జనవరి 30వ తేదీ నుండి నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కల్పించాలని కాబట్టి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు అందరూ కలిసి ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలి సహకరించాలని డాక్టర్ నికిత అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ కుమార్**

**కేశంపేట జనవరి 30 ప్రభాతవార్త** నేటి యువత గాంధీ జీ ని ఆదర్శంగా తీసుకొని గాంధీ చూపిన మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లె ఆనంద్ కుమార్ . జాతిని మేల్కొల్పి , భారతదేశ స్వతంత్రం వచ్చేందుకు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి గాంధీజీ అన్నారు, ప్రతి ఒక్కరు గాంధీ అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు వన్నాడ మనోహర్ గౌడ్, ఆనంద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, యువజన సంఘాల సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కేశంపేట జనవరి 30 ప్రభాత వార్త** పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన కేశపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, గుంటి ఆంజనేయులు వయసు 36 సంవత్సరాలు కులము ముదిరాజు ఇతను గత కొంతకాలంగా మద్యానికి బానిసై అనారోగ్యంతో బాధపడుతుండేవాడని గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి కింద పడిపోయి ఉండడంతో గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించి అప్పటికి ఆంజనేయులు మృతి చెందాడని తెలిపిందని అన్నారు. మృతుడి భార్య గుంటి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## నాణ్యతతో రహదారి పనులు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు

**కొత్తూర్, జనవరి 30, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు బీటీ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కొత్తూర్ జ్యోతిరావుపూలే విగ్రహం నుండి కొత్తూర్ జేపీ దర్గా జంక్షన్ వరకు రహదారి విస్తరణ పనులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో రోడ్డు పనులు చేపట్టారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకులు దేవేందర్‌ముదిరాజ్, కె.సురేందర్, చిలకమర్రి నర్సింహ్మా,పార్టీ నాయకులు తదితరులు రోడ్డు విస్తీర్ణ పనులను పరిశీలించి నాణ్యతపై సమీక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూర్ జ్యోతి రావు పూలే చౌరస్తా నుండి జేపీ దర్గా బైపాస్ జంక్షన్ వరకు రహదారి పూర్తిగా శిథిలమై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే శంకర్ సహకారంతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. ఈపనులు నాణ్యతతో, వేగవంతంగా కొనసాగుతున్నా యన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారి అందుబాటులోకి తెచ్చేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షులు జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేం దర్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్య క్షులు సురేందర్, కొత్తూర్ మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శివశంకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ జె.జగన్, ఇందూరి శ్రీనివాస్, కొత్తూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత సాయితేజేశ్వర్, సత్త య్య, ఆంజనేయులునాయక్, మహిపాల్, చిల్కమర్రి రాజు, అరవింద్, మీర్జా, హసన్ ఉన్నారు.

### గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందించిన బిఆర్ఎస్ శ్రేణులు

**కందుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రాష్ట్ర ప్రజలను దగా చేసిందని నిరసిస్తు పార్టీ అదినాయకత్వం పిలుపుమేరకు కందుకూ రు మండలంలో బిఆర్ఎస్ శ్రేనులు గాంధీ విగ్రహలకు వినతి పత్రాలను సమర్పించారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి మీరఖాన్‌పేట లోను, పిఎ సిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్ బేగంపేటలోను ఈ కార్యక్రమూలలో పాల్గొనిమాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటితో 420 రోజులు గడిచాయని కాంగ్రేస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. పిఎసిఎస్ డైరెక్టర్ పొట్టి అనంద్, నాయకులు తాళ్ల కార్తీక్, కాకిరాములు, కాకి నర్సింహ్మా, దీక్షిత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బర్కవెంకటేష్, సత్తయ్య, కాకిదశరథ, శంకరతిరుపతి, గోవర్ధన్, యాదయ్య, కుమార్, ప్రవీన్ పాల్గొన్నారు.

### జీతాల కోసం ఉపాధి హామీ ఉద్యోగుల ఆందోళన

**కందుకూరు, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు నిర్దేశించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఉపాధి హామి పథకం ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు లేవని ఈ విషయంలో చొరవ తీసుకుని మాకు న్యాయం జరిగేలా మాష్టాలు తీరేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు గురువారం ఎంపిడిఓ సరితకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాదిహామీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలమూరు బిడ్డ కాదా..

**లక్ష్మీదేవిపల్లిపై స్పష్టత ఇవ్వండి**
**కాంగ్రెస్ బడ్జెట్‌లో లక్ష్మీదేవిపల్లి ప్రస్తావన లేకపోవడం విచారకరం**
**లక్ష్మీదేవిపల్లిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ విధానాలు ఒక్కటే**
**బండి సంజయ్ పట్ల ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యలు సరికావు**



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 30 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ కాదా.. మరి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి రాజర్వాయర్ నిర్మాణంపై మొగిలిగిద్ద పర్యటనలో సీఎం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బీజేపీ నేత చెంది మహేందర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం ఏబీ కాంప్లెక్స్‌లో సీనియర్ నాయకుడు దేపల్లి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై ప్రభుత్వాలకు స్పష్టమైన వైఖరి లేదన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 35 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు జిల్లా నుండి పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందాక లక్ష్మీదేవిపల్లి బడ్జెట్, డిజైన్ మార్పులు జరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రాజెక్టు డిజైన్‌లో భాగంగా శ్రీశైలం నుండి నార్లాపూర్ ఏదుల వట్టెం, కరివెన, ఉదండాపూర్ చివరి రిజర్వాయర్‌గా లక్ష్మీదేవిపల్లిని డిజైన్ చేశారని, ప్రతి రోజు 15 టీఎంసీల నీటిని విడుదల చేస్తూ మొత్తంగా నెలకు 90 టీఎంసీల నీరు వచ్చే విధంగా రిజర్వాయర్ రూపొందించారని గుర్తు చేశారు. కానీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం నిధులు కాదు కదా తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. ఇప్పుడు పాలమూరు బిడ్డగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున ఈ నియోజకవర్గానికి రెండవసారి వస్తున్నందుకు ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిన అయిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్మించేందుకు స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించి పోవాలని డిమాండ్ చేశారు.

### బండి సంజయ్‌ను అలా విమర్శించడం ఎమ్మెల్యేకు తగదు

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను తొండి సంజయ్ అంటూ వ్యక్తిగతంగా దూషించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఆయన హోదా సరిపోదని శ్రీవర్ధన్ రెడ్డి హితవుపలికారు. గద్దర్ పద్మ అవార్డు విషయంలో ఎవరి భావజాలాన్ని ఎవరిపై రుద్దుతున్నారని ప్రశ్నించారు.ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, సామాన్య ప్రజలు రాజకీయ నాయకులను హత్య చేయించిన ఆరోపణలు గద్దర్‌పై ఉన్నాయని, పద్మ అవార్డుల ఎంపిక కమిటీ దానిని దృష్టిలో పెట్టుకిఒని ఇవ్వకపోవడం బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకంలేని వ్యక్తి గద్దర్ అని, అందుకే తాను ఓటు కూడా వేయనని పలు సందార్భల్లో చెప్పారని గుర్తు చేశారు. పద్మ అవార్డుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల భావజాలాన్ని బీజేపీపై రుద్దే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ పేరును పద్మ అవార్డుల కోసం ఎందుకు ఎంపిక చేయలేదని శ్రీవర్ధన్ రెడిన ప్రశ్నించారు.

### నేను మొగిలిగిద్ద విద్యార్థినే .. బిజెపి నేత అందె బాబయ్య

నేను కూడా మొగిలిగిద్ద పాఠశాలలో చదువుకున్నానని, పాఠశాల భవన అభివృద్ధికి ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య స్పష్టం చేశారు. అత్యాధునిక పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం, మొగిలిగిద్ద, చించోడ్ గ్రామాలను మండలాలుగా చేసే విధంగా వినతిప్రతం అందజేస్తామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ రెండు గ్రామాలను మండలాలుగా చేయాలని ప్రత్యక్షంగా, పరోక్షంగా డిమాండ్ చేశారని, ఇప్పుడు తాము కూడా అదే విషయం చెబుతున్నామని అన్నారు.య

### పరస్పర విమర్శలతో సరికాదు చెంది మహేందర్ రెడ్డి

పరస్పర రాజకీయ విమర్శలతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న రాజకీయ విమర్శలు కట్టిపెట్టి అభివృద్ధికి ఉపక్రమించాలని చెంది మహేందర్ రెడ్డి సూచించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, తమ అధికారాన్ని ఉపయోగించి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాలని, అనవసరమైన రాద్ధాంతం, విమర్శలు చేసుకొని ఏం సాధించలేరని హితవు పలికారు. ఈ సమావేశంలో మల్చలం మురళీ, ప్యాట అశోక్, వంశీకృష్ణ, ఋషికేష్, భూషణ్, శ్రీనివాసచారి, నరసింహ్మా, పిట్టల నరేష్, అరవింద్ చారి, రాధిక, శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, నందు, రంగన్న గౌడ్, కుమార్ యాదవ్, విజయ్ కుమార్, కాసోజు శివ పాల్గొన్నారు.

